بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 02.12.2022 (Telugu)**

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా హజ్రత్ అబూబక్ర్ సిద్ధీఖ్ (రజి) తఆలా అన్హు సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 02.12.2022 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్ - బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్ - ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ - సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్,తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

హజ్రత్ అబూబక్ర్ సిద్ధీఖ్ (రజి) సద్గుణములు, సత్ప్రవర్తనల గురించి ప్రస్తావన జరుగుతుంది. ప్రజలలో అందరికంటే ఎక్కువ ఆదరణ పొందిన వారిగా ఒక కథనము వారి గురించి ఇట్లు లభిస్తుంది. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో మేము ప్రజలలో ఒకరిని మరొకరిగా ఉత్తములని నిర్ణయించేవారము అనగా ఒక పోటీ జరిగేది. హజ్రత్ అబూబక్ర్ (రజి) అందరికంటే ఎక్కువ ఉత్తములని, ఆ తర్వాత హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) మరియు వారి తర్వాత హజ్రత్ ఉస్మాన్ (రజి) ఉత్తములని మేము భావించేవారు. మరొక సందర్భములో హజ్రత్ అబూబక్ర్ (రజి)తో హజ్రత్ ఉమర్ (రజి) ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత ప్రజలలో ఉత్తముడైన ఒక మహాశయా! బదులుగా వెంటనే హజ్రత్ అబూబక్ర్ (రజి) ఇట్లనిరి. ఉమర్ కంటే ఉత్తముడైన వ్యక్తిపై సూర్యుడు ఉదయించలేదని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచించినట్లు నేను విన్నాను.

ఒకసారి హజ్రత్ సల్మాన్ (రజి), హజ్రత్ సుహైబ్ (రజి), హజ్రత్ బిలాల్ (రజి) ప్రజలతో కలిసి కూర్చొని వుండిరి. ఇంతలోనే అబూసుఫ్యాన్ అటు వచ్చెను. అప్పుడు ప్రజలు ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! అల్లాహ్ ఖడ్గములు అల్లాహ్ శత్రువు తలను నరికి ఇప్పటికి తన ప్రతీకారము తీర్చుకోలేదు. దీనిని విని హజ్రత్ అబూబక్ర్ (రజి) ఇట్లనిరి. మీరు ఖురైష్ నాయకుల గురించి ఈ విధంగా మాట్లాడు తున్నారా! అనంతరం వారు (రజి) స్వయంగా వెళ్లి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఈ విషయము తెలిపిరి. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. ఓ అబూబక్ర్! నువ్వు బహుశా సల్మాన్, సుహైబ్, బిలాల్ మొదలగు వారిని అసంతృప్తికి గురి చేశావు. నువ్వు ఇలా చేసినచో నువ్వు తన అల్లాహ్‌ను అసంతృప్తికి గురి చేసినట్లే అగును. ఈ విషయమును విని హజ్రత్ అబూబక్ర్ (రజి) వారి ముగ్గురి వద్దకు చేరుకొని ఇట్లనిరి. ఓ ప్రియమైన సోదరులారా! నేను మిమ్ములను అసంతృప్తికి గురి చేశానా! బదులుగా లేదు, అలాంటి విషయమేమి లేదని వారు సమాధానమిచ్చిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి)లో ఎంత మేరకు వినయముండెనో ఇక్కడ స్పష్టమవుతుంది. వారు ఎవరికి బానిసత్వము నుండి విముక్తి కల్పించినారో వారి వద్దకే వెళ్లి వారితో క్షమాపణలు

కోరుతున్నారు. ఇలాగే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఎంత మేరకు అభిమానము, విధేయత ప్రమాణము కలిగియున్నారో ఈ సంఘటన ద్వారా తెలుస్తుంది. ఎందుకనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నువ్వు వారిని అసంతృప్తికి గురి చేసినావని మాత్రమే తెలిపిరి. వెళ్లి వారితో క్షమాపణలు కోరమని అనలేదు. అయినను వారు తక్షణమే వెళ్లి వారితో క్షమాపణలు కోరిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) సద్గుణములు, ప్రత్యేక విశిష్టతలలోని ఒక ప్రత్యేక విషయమేనగా వలసకు వెళ్తున్నప్పుడు వారిని సహచరునిగా ఎన్నుకోవడం జరిగింది. మానవులలో ఉత్తముడైన వ్యక్తి కష్టములలో వారు (రజి) వారికి తోడుగా వుండిరి. దేవుని ప్రియమైన వ్యక్తితో వారికి ప్రత్యేక అనుబంధము రుజువు కావలెనని ఆపదల ఆరంభము నుండే వారు (రజి) హుజూర్ సల్లం సహాయకులుగా చేయబడిరి. ఇందులో గల రహస్యమేమనగా అనుచరులలో అందరికంటే గొప్ప ధైర్యవంతులు, నిష్టాపరులు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అందరికంటే అధిక ప్రియులు, మైదాన వీరులు సిద్దీఖె అక్బరేనని, ప్రపంచ నాయకులైన సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానములో లీనమై వున్నారని అల్లాహ్ తఆలాకు తెలిసి యుండెను.

హజ్రత్ అబూబక్ర్ (రజి) గురించి ఈ కాలపు పలు పశ్చిమ రచయితల పంక్తులను ప్రవేశపెట్టిన తర్వాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ పశ్చిమ రచయితలు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప స్థాయి, అంతస్తు గురించి సరియైన అర్థము, అవగాహన లేనందున హజ్రత్ అబూబక్ర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి), హజ్రత్ ఉస్మాన్ (రజి) మొదలగు వారి గురించి ఏ విధంగాను సముచితము కాని తరహాలో అధిక ప్రసంగానికి పాల్పడతారు. వాస్తవానికి హజ్రత్ అబూబక్ర్ (రజి) అయినను లేక హజ్రత్ ఉమర్ (రజి) అయినను వీరందరు తమ యజమాని, విధేయతార్హులైన హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సంపూర్ణ విశ్వాసులుగా వుండిరి. వీరు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు సేవకుల స్థాయిలో చేదోడు, వాదోడుగా వుండిరి.

హజ్రత్ అబూబక్ర్ (రజి) సత్ప్రవర్తనల గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. మహా గొప్ప గొప్ప చక్రవర్తులు అబూబక్ర్, ఉమర్‌ల నామములే కాక అబూహురైరహ్ పేర్లు పలికి నప్పుడు రజియల్లాహు అన్హు అంటారనుటలో, వారి సేవకు అవకాశము లభించినచో బాగుండునని ఆశిస్తారనుట నిజము కాదా! కావున అబూబక్ర్, ఉమర్, అబూహురైరహ్ రజియల్లాహు అన్హుమ్ బీదరికంలో జీవితము గడిపి నష్టపోయారని ఎవరు చెప్పగలరు. నిస్సందేహంగా ప్రాపంచికపరంగా వారు తమ కొరకు ఒక మృత్యువును అలవర్చుకొనిరి. కాని ఈ మృత్యువు వారికి ప్రాణదాతగా రుజువయ్యెను. ఇక వారిని ఏ శక్తి చంపలేదు. వారు ప్రళయ దినము వరకు జీవింతురు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి)ను చూడండి! వారు మక్కాలో ఒక సాధారణ వ్యాపారులుగా వుండిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించనిచో అబూబక్ర్ అరబ్‌లోని ఒక మంచి, నిజాయితి పరులైన వ్యాపారులని మాత్రమే మక్కా చరిత్ర రచించే చరిత్రకారుడు వ్రాసి యుండును. కాని హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ విధేయత వలన అబూబక్ర్ (రజి) కు నేడు లభించిన స్థానము వలన మొత్తం ప్రపంచము వారి నామమును గౌరవంగా స్మరించుకుంటుంది.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఇస్లాంకు సేవ చేసినందున, ధర్మము కొరకు త్యాగములు

సమర్పించినందున నేడు హజ్రత్ అబూబక్ర్ (రజి)కు ఎంతటి గొప్పతనము లభించినదనగా ప్రపంచము లోని పెద్ద పెద్ద రాజులకు కూడ ఆ గొప్పతనము లభించలేదు. హజ్రత్ అబూబక్ర్ (రజి)కు లభించిన గొప్పతనము నేడు ప్రపంచములోని పెద్ద పెద్ద రాజులకు కూడ లభించలేదు. హజ్రత్ అబూబక్ర్ (రజి) ను అటుంచితే ముస్లిముల దృష్టిలో హజ్రత్ అబూబక్ర్ (రజి) సేవకులకు లభించిన గౌరవము కూడ ఏ పెద్ద రాజుకు లభించలేదు. వాస్తవమేమనగా మనకు హజ్రత్ అబూబక్ర్ (రజి) కుక్క కూడ పెద్ద పెద్ద మర్యాదల గల వ్యక్తుల కంటే ఎక్కువ గౌరవనీయమైనదిగా అనిపిస్తుంది. ఎందుకనగా వారు (రజి) హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటి సేవకులైరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటి బానిసల ప్రతి వస్తువు మాకు మంచిగానే అనిపించును. భవిష్యత్తులో ఈ గౌరవమును ఎవరైనా సరే మా హృదయముల నుండి తొలగించే అవకాశమే లేదు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) గారి ఒక కుమారుడు చాలా కాలం తర్వాత ఇస్లాం స్వీకరించెను. ఒకసారి పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి మస్జిదులో కూర్చొని వుండగా వారు వివిధ విషయములు మాట్లాడుకుంటుండిరి. మాటల మధ్యలో హజ్రత్ అబూబక్ర్ (రజి)తో వారి కుమారుడు ఇట్లనెను. నాన్న గారు! ఫలానా యుద్ధములో ఒకసారి నేనొక రాయి మాటున దాక్కొని వుండగా మీరు నా ముందటి నుండి రెండు సార్లు అటుగా వెళ్లినారు. అప్పుడు నేను కోరినచో మిమ్ములను హతమార్చేవాడిని. కాని మీరు నా తండ్రి అనే భావనతో మీపై నేను దాడి చేయలేదు. అబూబక్ర్ (రజి) ఈ మాటను విని ఇట్లు బదులిచ్చిరి. అప్పుడు నేను నిన్ను చూడలేదు. అప్పుడు నేను నిన్ను చూచినచో నువ్వు దేవుని శత్రువునిగా రణరంగములో దిగినందున నేను తప్పక నిన్ను హతమార్చేవాడిని.

హజ్రత్ అబూబక్ర్ (రజి) గొప్ప సత్ప్రవర్తనల గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) స్వభావములో ఆది నుండే పుణ్య ఇంధనము, జ్యోతి వుండెను. అందుకే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర బోధన వారిని వెంటనే ప్రభావితం చేసి ప్రకాశింప జేసెను. వారు వారి సల్లంతో ఎలాంటి చర్చకు దిగ లేదు, ఎటువంటి మహిమ, సంకేతము అడగ లేదు. విన్న తర్వాత మీరు ప్రవక్తుత్వ ప్రకటన చేశారా? అని మాత్రమే అడిగిరి. అవునని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానమివ్వగా నేను అందరి కంటే ముందుగా విశ్వసిస్తున్నట్లు మీరు సాక్ష్యముగా వుండండని అనిరి. ప్రశ్నించువారు చాలా అల్పంగా మార్గదర్శనము పొందుతారనే అనుభవము చేయబడెను. కాని సత్యాలోచన, సహనము కలిగిన వారు పూర్తిగా మార్గదర్శనము పొందుతారు. ఇందుకు ఉదాహరణ అబూబక్ర్ (రజి), అబూజహల్ ఇద్దరిలో గలదు. అబూబక్ర్ (రజి) వివాదానికి దిగలేదు, ఎటువంటి సంకేతము అడగలేదు. అందుకు సంకేతము అడిగిన వారికి ఇవ్వనిది వారికి ప్రసాదించబడెను. అబూజహల్ సంకేతము తర్వాత సంకేతములను దర్శించెను. కాని అతడు స్వయంగా ఒక గొప్ప సంకేతముగా మారెను. అబూజహల్ వాదించెను, వ్యతిరేకించెను, మూర్ఖత్వమును వీడలేదు. అతడు సంకేతము తర్వాత సంకేతము తిలకించెను, కాని గమనించలేక పోయెను. తుదకు అతడు స్వయంగా ఇతరులకు సంకేతముగా నిలిచి వ్యతరేకములోనే నాశనమయ్యెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నా పోషకుడైన అల్లాహ్ నాకిట్లు తెలిపెను. సిద్దీఖ్, ఫారూఖ్, ఉస్మాన్ రజియల్లాహు అన్హుమ్ పుణ్యవంతులు, విశ్వాసులుగా వుండిరి. అల్లాహ్ ఎన్నుకొనిన, దయామయుడైన అల్లాహ్ ప్రత్యేక అనుగ్రహములు పొందిన వారిలో చేరిరి. అధిక విజ్ఞానులు

వారి సద్గుణముల గురించి సాక్ష్యమిచ్చిరి. వైభవోపేతుడైన పవిత్ర దేవుని ప్రీతి కొరకు వారు స్వదేశమును వీడిరి. ప్రతి యుద్ధ భూమిలో ప్రవేశించిరి. వేసవి కాలములోని మధ్యాహ్న ఉక్కపోత, చలికాలములోని రాత్రుల తీవ్ర చలిని వారు లెక్క చేయలేదు. అంతేకాక నవయువకుల మాదిరిగా ధర్మ మార్గములలో లీనమైరి, స్వపక్షీయులు, ప్రతిపక్షీయుల వైపు ఆకర్షితులు కాలేదు. సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ కొరకు అందరిని వీడిరి. వారి సత్కార్యమలలో సుగంధము, వారి పనులలో సువాసన వుండెను. ఇదంతయు వారి స్థాయి అంతస్తుల దశల తోటలు, పుణ్యముల తోటల వైపు మార్గదర్శనము చేయును. ఉదయం కాలం వీచే వారి సుగంధమైన గాలుల ద్వారా వారి రహస్యములు ప్రతక్ష్యమైతాయి. తద్వారా వారి కాంతులు స్పష్టముగా మనపై బహిర్గమైతాయి.

మరల వారు అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! అల్లాహ్ తఆలా ఇద్దరు సత్యమూర్తులు అనగా అబూబక్ర్, ఉమర్, మూడవ వ్యక్తి జున్నూరైన్ (రెండు కాంతులు గల వారు) వున్నారు. అల్లాహ్ తఆలా వారందరిని ఇస్లాం ద్వారము, మానవ జాతికే గర్వ కారణమైన హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యములో ముందు వరుసలో నిలబెట్టెను. వారి గొప్పతనమును నిరాకరించు వ్యక్తి, వారి నిదర్శనమును తిరస్కరించు వ్యక్తి, వారి గురించి మర్యాదగా సంభాషించక వారిని అవమానపర్చు వ్యక్తి, వారిని దూషించుటకు సిద్ధముగా వున్న, వారిని నిందించు వ్యక్తి దుష్టాంతము పొందునని, అతడి విశ్వాసము భంగమగునని నాకు భయంగా వుంది.

ఇంకా వారు అలైహిస్సలాం ఇట్లనిరి. సత్యమేమనగా అబూబక్ర్ సిద్దీఖ్, ఉమర్ ఫారూఖ్ ఇద్దరు గొప్ప అనుచరులు. వారిద్దరు హక్కుల చెల్లింపులో ఎన్నడు అలసత్వమును ప్రదర్శించలేదు. వారు దైవభక్తిని తమ రహదారిగా, న్యాయమును తమ లక్ష్యముగా చేసుకొనిరి. వారిద్దరి సత్యము, వినయము ఎంతో గొప్ప స్థాయి కలిగి వుండెను. వారిద్దరు ఎంతటి పవిత్ర సమాధులలో సమాధి అయినరానగా మూసా, ఈసా జీవించి వున్నచో అక్కడ సమాధి అగుటకు వారెంతగానో ఆశించేవారు.

ఖుత్బా ముగింపులో హుజూరె అన్వర్ ఇట్లనిరి. కొంత భాగము, మరి కొన్ని విషయములు ఇంకా మిగిలి వున్నాయి, తర్వాత ప్రవేశపెట్టెదను. ఇన్షాఅల్లాహ్.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్లిల్హు ఫలా హాదియలహు వనష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్కురుల్లాహ యజ్కురుకుం వద్వూహు యస్తజిబ్లకుం వలజిక్రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*